# వెన్నహృదయాలు

అన్నపూర్ణ



రాధాపతికి ఆ రోజే నిజమైన పండుగ అనిపించింది! అందుకే తను తెల్లవారుఝామునే లేచి కూర్చున్నాడు. "శివరావు వాళ్ళు వచ్చేది ఈవేళే" అంటూ హడావిడి చేసి ఇంటిల్లిపాదినీ లేపి, అందర్నీ తలంటు స్నానలు చేసి, శుభ్రంగా కొత్త బట్టలు వేసుకోమన్నాడు.

"రాజ్యం! నిన్న నేను చెప్పినట్లు నాలుగు రకాల కూరలు, పచ్చళ్ళు చేసి ఓ స్వీటు, ఓ హాటు సిద్ధం చెయ్యి" అని భార్యను పురమాయించాడు.

ఆ వేళ ఆదివారం. స్కూలుకు శలవు కాబట్టి పిల్లలిద్దరూ ఆడుకోవటానికి బయటికి వెళ్ళారు. ఇంట్లోకి కావాల్సిన సామాను, కూరగాయలు నిన్ననే తెచ్చాడు కనుక— కాఫీ త్రాగి పక్కింటికి వెళ్ళి పేపరు అడిగి తెచ్చుకొని తీరుబాటుగా వరండాలో కూర్చున్నాడు రాధాపతి.

పేపరులో ఏ పేజీ చూసినా మత కలహాలు, మానభంగాలు, రాజకీయవాదుల పటాటోపపు హామీలు, ఊక దంపుడు ఉపన్యాసాలు! న్యాయం, ధర్మం, నీతి నిజాయితీ— ఇవి పెద్దల ప్రవచనాలుగానే మిగిలిపోయాయి. అవినీతి ఆకాశాన్నంటుతోంది. స్వార్థం మానవుడి నరనరాల్లోనూ జీర్ణించుకుపోతోంది— వీటన్నింటికీ క్రూరంగా బలై పోతున్నాడు మామూలు మనిషి.

లోకంలో ధర్మం నాలుగుపాదాలా నడిస్తే ఈనాడు తన పరిస్థితి ఇంత దుర్భరంగా తయారయ్యేదా?

పదిహేడు సంవత్సరాలనాడు అందివచ్చిన అవకాశంగా భావించుకొని ఓ ఎయిడెడ్ స్కూల్లో ఉపాధ్యాయుడుగా చేరాడు. ఆనాటి నుంచీ ఈనాటి వరకూ తనది ఎదుగు బొదుగు లేని సంపాదనే... ఎక్విటెన్స్ రిజిస్టర్‌లో ఆరు వందలకు సంతకం చేస్తాడు. మూడు వందలు చేతిలో పెడతారు... అదే మంటే అసలు ఉద్యోగమే ఉండదు... గుట్టు బయటపెట్టి అలా ఉద్యోగాలు పోగొట్టుకున్న వాళ్లను చాలా మందిని చూశాడు... జరుగుతున్న తతంగం తెలిసి ప్రభుత్వం పట్టించుకోదు... అసలు తను పని చేస్తున్న స్కూలును ఓ రాజకీయ నాయకుడి దగ్గర బంధువు నడుపుతున్నాడు... "కనకు" "వినకు" "అనకు"—అన్న సూక్తిని మననం చేసుకొంటూ కాలం గడుపుకు వస్తున్నాడు తను... జీతం డబ్బు సరిపోక కొన్ని ట్యూషన్లు కుదుర్చుకున్నాడు... అలాగే అద్దె యింట్లో ఉంటూ, ఇద్దరు పిల్లలకు చదువు సంధ్యలు చెప్పిస్తున్నాడు... ఇక బయట ఎవరు అడిగినా జీతం ఆరు వందల చిల్లర అని చెప్పుకోవాలి. కొన్ని చోట్లకు వెళ్ళి ప్రైవేట్లు చెప్పి రావటం అంతా చూస్తూనే ఉన్నారు.

'రాధాపతికి ఏమమ్మా, వెలకు అటు చేసి ఇటుచేసి ఎనిమిది వందలదాకా సంపాదిస్తున్నాడు! రత్నాల్లాంటి ఇద్దరు కొడుకులు, లక్షణమైన భార్య— ఎంతో అదృష్టవంతుడు కనుకే ఆడపిల్లలు పుట్టలేదు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించు

# కార్టూనిస్టులకు సూచనలు!

★ కార్టూన్‌లను మంచి డ్రాయింగు కాగితంమీద ఇండియన్ ఇంకుతో గీసి పంపాలి.

★ ప్రతి కార్టూన్ వెనుక కార్టూనిస్టు పేరు, చిరునామా ఉండాలి.

★ వ్యంగ్య చిత్రాలు ప్రస్ఫుటంగా సాధ్యమైనంతవరకూ వాటిపై 'వ్యాఖ్య' చదవటానికి ముందే సవ్యం చేవిగా అర్థవంతంగా వుండాలి!

★ వ్యాఖ్య చిన్నదిగా క్లుప్తంగావుండాలి. అక్షరాలు కుదురుగా మొదటిసారి చదివినప్పుడే అర్థం అవ్వాలి! కార్టూన్ మీద పేరూ వూరు అన్నీ రాస్తే అవి తిరస్కరించబడే అవకాశాలుంటాయి.

★ సొంత చిరునామా గల తపాలాబిళ్ళలు అంటించిన కవరుగల కార్టూన్‌లను తిప్పిపంపడంజరుగుతుంది. దారిలో పోయేవాటికి మా బాధ్యతలేదు.

★ ఎన్నుకొన్న కార్టూన్‌లలో అన్నీగాక కొన్ని మాత్రమే ఒక్కోసారి వేసుకోడం జరుగుతుంది పరిశీలనకు ఐదారువారాలు పట్టవచ్చు.

★ పండుగల కార్టూన్‌లు — బాగా ముందుగా వాటి కవరు మీద ఆ "ప్రత్యేక" సందర్భాన్ని పేర్కొంటూ పంపడం అవసరం.

★ రంగుల కార్టూన్‌లు, పెన్సిలు బొమ్మలు, తెల్లకాగితంమీద వేసిన బొమ్మలు పంపవద్దని మనవి.

★ మా కార్యాలయానికి స్వయంగావచ్చి కార్టూన్‌లు అందజేసేవారు కూడా స్వంత చిరునామాగల స్టాంపులతికించిన కవరు జతచేయాలి. కాపీ కార్టూన్‌లు పంపరాదు.

— సం॥

కున్నట్లు ఇద్దరంటే ఇద్దరే పిల్లలు!' అంటూ తనను గురించి ఈర్ష్య లాంటి మెప్పుకోళ్ళను గుప్పిస్తూంటారు తెలిసిన చాలామంది.

కానీ, తన అసలు సంపాదన ఎంతో, అనుభవిస్తున్నది ఎంత అందమైన నరకమో వాళ్లకు తెలియజెప్పుకొనే అవకాశం లేదు. ఎంతైనా తనలో తనే ఇదై పోవాలి. లేకపోతే ఉద్యోగానికే ముప్పు వస్తుంది... అయితే ఇలాంటి దుర్దశ తన బిడ్డలకూ పట్టకూడదన్నదే అతడి తపన.

అధిక సంతానం, ఆర్థిక ఇబ్బందులవల్ల రాధాపతికి ఎక్కువ చదువు చెప్పించలేక పోయారు అతడి పెద్దలు. ఇప్పుడు పరిమిత సంతతే అయినా పెరుగుతున్న ధరలు, ఇతర కాలమాన పరిస్థితులను బట్టి తన ఇద్దరు కొడుకులకు పూర్తి స్థాయిలో చదువు చెప్పించగలడా! అన్న సందేహం కలుగుతోంది రాధాపతికి. కానీ, తనలా తన బిడ్డలు అసమర్థులు కాకూడదు. ఏవిధంగానైనా తిప్పలు పడి వాళ్ళు కోరుకున్నంత చదువు చెప్పించాల్సిందే!

'కానీ, ఎలా?'— ఈ ఆలోచన అతణ్ని తరచూ వేధిస్తూనే వుంది.

ఇద్దరు కొడుకులు. ఒకడు ఏ డాక్టరో కావాలి. ఒకడు ఏ ఇంజనీయరో కావాలి— వాళ్ళు హోదాల్లో ఉండి పెద్ద పెద్ద పదవులు నిర్వహిస్తుంటే చూసి ఆనందించడం రాధాపతి అభిమతం, ఆరాటం.

గోపాలం, చంద్రం ఇద్దరూ బుద్ధిమంతులే. తను చెప్పినట్లే విని నడుచుకుంటారు. ఇది కావాలి—అది కావాలి అని మారాం చేయరు. ఎక్కడి కక్కడ సరిపెట్టుకుపోయే సుగుణాన్ని భగవంతుడు వాళ్లకు ప్రసాదించటం ఓ విధంగా తన అదృష్టమే. అయితే ఈ పరిమిత సంపాదనతో విద్యా విషయికంగా వాళ్లకు పూర్తి న్యాయం చేకూర్చలేక పోతాడేమోనని తనే దిగులు పడుతున్నాడు.

అందుకే తప్పని పరిస్థితుల్లో తను ఓ నిర్ణయానికంటూ వచ్చేశాడు.

ఆ మధ్య ఓ రోజు రాత్రి ఎనిమిదిగంటల వేళ ట్యూషన్స్ ముగించుకొని ఇంటికివస్తున్న తనకు అనుకోకుండా శివరావు కనిపించాడు! ఇన్ని సంవత్సరాల తర్వాత ఎలా గుర్తుపట్ట గలిగాడో? తక్కున కారు ఆపి 'రాధాపతీ!' అని పిల్చాడు. శివరావును గుర్తుపట్టి తను



ఎంతటి ఆనందం అనుభవించాడో! 'తర్వాత, తీరుబడిగా అన్నీ మాటాడుకుందాం రారా' అంటూ కారు ఎక్కించి వాడు బసచేస్తున్న హోటల్ గదికి తీసుకు వెళ్ళాడు.

చిన్నప్పుడు శివరావు, తను పక్క పక్క ఇళ్ళల్లోనే ఉండేవారు. ఎలిమెంటరీ స్కూల్ నుంచి హైస్కూల్ వరకు ఇద్దరూ ఒకే దగ్గరే చదువుకున్నారు అంతా కంబైండ్ స్టడీ. ఒక్కో సందర్భంలో భోజనం కూడా కంబైండ్‌గానే చేసేవారు రాత్రిళ్ళు పడుకోవటం కూడా ఒక బెడ్‌మీదే. అంత ఇదిగా వుండేది తమ స్నేహం.

తర్వాత అనుకోకుండా శివరావు తండ్రి చనిపోవటంతో— అన్న వదినలు సరిగాచూడక ఎటో వెళ్లిపోయాడు వాడు. కన్న తండ్రి చదువు చెప్పించలేను, అనటంతో తను ఉద్యోగాల వేటలో పడి— చివరికి ఈ వూరు వచ్చి ఇలా స్థిరపడ్డాడు.

ఇప్పుడు శివరావు లక్షాధికారి! హైదరాబాద్‌లో స్వంత వ్యాపారం ఉందట వివాహం జరిగి పదిహేను సంవత్సరాలైందట. మామ గారి అండదండలే తన పురోభివృద్ధికి ముఖ్య కారణంగా భావించుకొంటున్నాడట— అంతా చెప్పి చివరికి గట్టిగా నిట్టూర్చాడు శివరావు,

"రాధాపతీ! భగవంతుడు నాకు అన్నీ ఇచ్చాడు, ఒక్క సంతాన భాగ్యం తప్ప" అంటూ.

"ఇన్ని సమకూర్చాక అదొక్కటి మాత్రం ఎందుకు లోటు చేస్తాడురా? ఇక ముందు సంతతి కలుగదు అని దిగులు పడటానికి వయసేం మించి పోలేదు కదా?" అని ధైర్యం చెప్పాలని చూశాడు తను.

"నిజమే! వయసుందిరా నాకు. కానీ, సంతాన యోగమే లేదు. మా భార్యాభర్తలను పరీక్షించి ఓ స్పెషలిస్టు డాక్టరే తేల్చి చెప్పాడీ విషయాన్ని. దీనిమీద పునర్వివాహం చేసుకోమని— పిత్రాత్తూ నా శ్రీమతే సలహా యిచ్చింది కూడా! కానీ, నేనలా చేయలేనురా... సావిత్రిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాను. ఈనాడు నేను ఈ స్థితిలో ఉన్నానంటే అందుకు ఆమే కారణం. అనవసరమైన ఆశలకుపోయి రెండో పెళ్లి చేసుకొని సావిత్రిని ఇబ్బందులపాలు చేయలేను. అయితే ఓ పని మాత్రం చేద్దామనుకుంటు

వ్వాను. ఏవరైనా ఓ మంచి కుర్రాణ్ణి దగ్గరకు తీసుకొని– బిడ్డలు లేని లోటు తీర్చుకోవాలని వుంది." అంటూ తన మనోగత అభిప్రాయాలను దాపరికం లేకుండా వెలడించాడు శివరావు.

ఆ తర్వాత శివరావు అడిగినమీదట తన జీతం, జీవితం–సంతానం, వాళ్ళ విషయంలో తన ఆలోచనలను బయట పెట్టి,

"నాబిడ్డల భవిష్యత్తు నాలా కాకూడదు శివా! అయినా ఎదుగు బొదుగులేని నా సంపాదనతో, కాలమాన పరిస్థితులనుబట్టి– నేను ఆశపడుతున్నట్లు వాళ్ళను ఉన్నతులుగా ఎలా తీర్చి దిద్దగలనా? అనే సందేహ పడుతున్నారా" అంటూ చెప్పుకొచ్చాడు తన పరిస్థితిని గురించి.

తర్వాత కొద్దిసేపు దీర్ఘంగా ఆలోచించిన శివరావు, "నా ఆశ తీరాలంటే, నీ ఆశయం నెరవేరాలంటే ఓ పని చెయ్యి రాధాపతీ" అన్నాడు "ఏమిటిరా అది?" తను ఆత్రపడి అడిగాడు.

"నీ పెద్ద కొడుకు గోపాలానికి పన్నెండేళ్ళు, రెండోవాడు చంద్రానికి తొమ్మిదేళ్ళు అన్నావు కదూ? అయితే రెండోవాణ్ణి నాకు పెంచుకోవడానికి ఇచ్చేయ్ ఇక నాకా ఆస్తి పాస్తులకు కొదువ లేదు. చంద్రాన్ని కన్న కొడుకుకన్న మిన్నగా అల్లారు ముద్దుగా పెంచుకుంటాను చదువుకున్నంత వరకు చదువు చెప్పించి యోగ్యుడిగా తీర్చిదిద్దగలను. మనం అనుకున్నది అనుకున్నట్లు సాధించాలంటే కొన్ని సందర్భాల్లో ఏదో విధంగా త్యాగం చేయక తప్పదు. మనిద్దరం చిన్నతనంలోనే స్నేహితులుగా కాకుండా అన్యోన్యానురాగాలు కలిగిన అన్నదమ్ములుగా పెరిగాం. చంద్రం నాదగ్గర వుంటేనేం? నీ దగ్గర వుంటేనేం? మనకు కావాల్సింది బిడ్డల ఉజ్వల భవిష్యత్తు... ఏమంటావ్?"


"నిజమే శివా! నాకు కావాల్సింది నా బిడ్డల భవిష్యత్తే. నువ్వు మనసుపడి అడుగుతున్నప్పుడు కాదనబుద్ధి అవటం లేదు. కాకపోతే నా భార్య..."

"ఆమెతో కూడా మాట్లాడు! ఆతర్వాతే ఓ నిర్ణయానికిరా. ఈవేళ గురువారం కదా? వచ్చే ఆదివారం కాకుండా ఆపై ఆదివారం నా శ్రీమతితో పాటు నీ ఇంటికి వస్తాను. అందరూ ఆమోదిస్తే ఆరోజే చంద్రాన్ని మాతోపాటు హైదరాబాద్ తీసుకు వెళ్ళి పోతాం... ఓ. కే.?"

"ఓ. కే" అని మరో అర్ధగంట అక్కడే కూర్చొని, తన ఇంటి అడ్రసు విపులంగా చెప్పి తను వచ్చేశాడు.

స్నేహితుడికి మాట అయితే ఇచ్చాడుగాని ఇంతవరకు ఆ విషయం రాజ్యం ముందు ప్రస్తావించలేదు రాధాపతి. ఈ రోజు కూడా 'శివరావు, వాడి భార్య మన ఇంటికి వస్తున్నారని' మాటవరసకు చెప్పాడేగాని– వాళ్ళు ఫలానందుకు వస్తున్నారని వివరించలేదు.

రాజ్యం ఎటువంటి సందర్భంలోనూ తన మాటను కాదనదు... కాకపోతే అన్నివిషయాల్లాంటిది కాదు ఇది నవమాసాలు మోసి– కనిపెంచిన బిడ్డను మరొకరికి అప్పగించాల్సి వస్తే– ఆ కన్నతల్లి పడే ఆవేదనను తను అర్థం చేసుకోగలడు. అయితే తన కన్నబిడ్డ ఉజ్వల భవిష్యత్తును ఏతల్లీ కాదనదు. అలాగే ఇప్పుడు రాజ్యం ఈ విషయంలో తనను వ్యతిరేకించదనే గట్టి నమ్మకం...కాకపోతే ముందే ఆమెకు అసలు సంగతి సూచనా




ప్రాయంగా తెలియజెప్పడం మంచిదేమో? వాళ్ళొచ్చాక అలా చేయటానికి వీలుపడక పోవచ్చు– అనుకొని లోపలికి వెళ్ళాడు రాధాపతి.

ఆ సమయంలో రాజ్యం పకోడీలు తయారు చేస్తోంది ఘుమ ఘుమ లాడే వాసనకు ముక్కుపుటాలు ఎగురవేస్తూ వెళ్ళి గోడవారగా పీట వాల్చుకొని కూర్చున్నాడు రాధాపతి.

ఎప్పుడూ లేంది వంట గదిలోకి వచ్చి తన ఎదురుగా కూర్చున్న భర్తను చూసి విస్తుపోయి తనలో తాను నవ్వుకొంది రాజ్యం.

"రాజ్యం! నీతో ఒక ముఖ్య విషయం చెప్పాలనుకుంటున్నాను. అసలు ఎప్పుడో నీ చెవిన వేయవలసిన సంగతి ఇది. కాని, ఎందుకో చెప్పలేక పోయాను. ఈ రోజు శివరావు, వాడి భార్య ఎలాగో వచ్చేస్తున్నారు కాబట్టి నీవు తత్తర పడకుండా ఉండటం కోసం చెబుతున్నాను..." అంటూ శివరావుకు తనకు మధ్యగల స్నేహానుబంధాన్ని, అతడు వ్యక్తం చేసిన కోర్కెను, కన్నబిడ్డ బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తను నిర్ణయానికి వచ్చిన తీరును వివరించి, "రాజ్యం! పెళ్ళయింది మొదలు మనిద్దరికీ ఇంతవరకు అభిప్రాయ భేదాలు రాలేదు. నా మాటను నువ్వు గౌరవించావ్. నీ విలువను గుర్తించి నేను నడుచుకున్నాను. ఏదైనా ఒకరికి ఒకరం కూడబలుక్కొని చేశాం ... 'మనకు పదిమంది లేరు. ఉన్నది ఇద్దరే మగబిడ్డలు. వారిద్దర్లో పోషణ భారమనా ఒకళ్ళను శివరావుకు దత్తత ఇస్తా మంటున్నారు?' అని నువ్వు అడగవచ్చు. కాని నేను ఆలోచించేది వాళ ఉజ్వల భవిష్యత్తు. పరిమితి ఆదాయంతో కొట్టుకలాడే మనం వాళ్ళను కోరుకున్న విధంగా చదివించలేం. అదీగాకుండా శివరావు లక్షాధికారి మనసు పడి అడిగాడు. చంద్రం జీవితం బాగుపడుతుంది మనం ఎలాగోలా తిప్పలుపడి గోపాలం ఒక్కణ్ణే చదివించుకోవచ్చు" అంటూ తన ఆశలను, ఆకాంక్షలను వెల్లడించాడు రాధాపతి.

భర్త మాటలకు అన్యమనస్కంగా కళ్ళ

వెళ్ళు వచ్చాయి రాజ్యానికి. తను వింతో ప్రేమగా చూసుకొనే చంటివాడు చంద్రాన్ని పరులకు అప్పగించటమా? ఇదెలా సంభవం? భర్త ఆలోచనలు, ఆ చెప్పే మాటలూ చూస్తుంటే — అవి యదార్థమేననిపిస్తోంది. అదీ కాకుండా ఇంతవరకూ ఏ విషయంలోనూ తను ఆయనకు ఎదురు చెప్పి ఎరుగదు... ఆయనకూడా తనను వత్తిడిపెట్టి ఎరుగరు ఏ సందర్భంలోనూ. ఇంత కాలానికి ఇదో కొత్త సమస్య. పోనీ ఆయన మాట ప్రకారమే జరగనిస్తే?— ఇక పేచీ అనేదేఉండదు, కాకపోతే చంద్రాన్ని వదలి తను ఉండలేదు. వాడు మ్మాత్రం అమ్మా, నాన్నలను వదలి పెట్టి ఎక్కడో పరాయిచోట ఉండగలడా?

ఈ సమయంలో తనేమన్నా ఆయన అపార్థం చేసుకొనే అవకాశం ఉంది. అంతా అనుభవపూర్వకంగా తెలిసిరావటమే మంచిది. తన బుజ్జి తండ్రి చంద్రం ఈ అమ్మను వదిలిపెట్టి ఒక్క పూట కూడా వుండడు ఎక్కడానూ. ఆయన మాట ప్రకారమే ఈ రోజు శివరావుగారితో పంపిస్తే వాడు రేపేపాటికల్లా తిరిగి వచ్చేస్తాడు తప్పక అనుకొని,

"చంద్రానికి కన్న తండ్రి మీరు. మీకే ఎక్కువ తెలుసు వాడి బాగోగులు. చంద్రాన్ని ఓ మాట అడిగి, వాడు సరేనంటె అలాగే పంపండి'' అంది చీర చెంగుతో కళ్ళు వొత్తుకొంటూ.

అలాగే చంద్రాన్ని అడిగాడు రాధాపతి. "మీరు వెళ్ళమంటే అలాగే వెళ్తాను నాన్నా'' అన్నాడు వాడు.

* * *

రెండు సంవత్సరాల తర్వాత మాట—

ఆరోజు సాయంత్రం తనకు అందిన టెలిగ్రామ్ చూసుకున్న శివరావు పెద్ద షాక్ తిన్నట్లు ఫీలై, అప్పటి కప్పుడు చంద్రాన్ని, భార్య సావిత్రిని తీసుకొని రాధాపతి వాళ్ళ ఊరు బయలుదేరాడు.

"శివా!" అంటూ గావురుమన్నాడు రాధాపతి, మిత్రుణ్ణి చూసి. శివరావు భార్య సావిత్రి రాజ్యాన్ని ఓదార్చటానికి ప్రయత్నిస్తోంది గాని వల్లకావటంలేదు. మధ్య మధ్య స్పృహ కూడా తప్పిపోతోంది ఆమెకు.

"ఇంత ఘోరం ఎలా జరిగిందిరా రాధాపతీ?'' తనూ కళ్ళనీళ్ళు పెట్టుకొని అడిగాడు శివరావు.

# కన్నహృదయాలు

"రోజూలానే నిన్నకూడా కాలేజీకి వెళ్ళి వస్తున్నాడు. వీడితోపాటు మరో కుర్రాడు కూడా వున్నాడు. వెనకనుంచి వస్తున్న లారీ బ్రేకులు ఫేలయ్యాయిట. గుద్దేసిందివాళ్ళను. గోపాలం అక్కడికక్కడే ప్రాణం వదిలాడు. తోటికుర్రాడు హాస్పిటల్లో చేర్పించాక పోయాడు.'' ఎంత ప్రయత్నించినా దుఃఖం ఆగటంలేదు రాధాపతికి.

"విధి వింత చిత్రమైనదిరా పతీ! ఒక్కోసారి ఊహించటానికైనా అలవిగాని సంఘటనలు జరిగిపోతూంటాయ్. అనికూడా కావాలని విధిరో జరిపించినట్లుంటయ్. ఎదిగి వచ్చే బిడ్డ పోయినందుకు మీ భార్యాభర్తలు అనుభవించే గుండె కోతను నేను అర్థం చేసుకోగలను. చనిపోయిన గోపాలాన్ని తిరిగి తెచ్చివ్వగలనన్న ప్రగల్భాలు నేను పలకనుగాని—మీ కన్నబిడ్డ చంద్రాన్ని మాత్రం తిరిగి మీకు వప్పగించగలను. పిల్లలు అసలేలేని వాకంటె, కన్నబిడ్డలుండీ లేనివాళ్ళగా బ్రతకటం వింత దుర్భరమో నేను ఊహించుకోగలను'' అన్నాడు శివరావు ఉదార భావంతో.

## యోగశక్తి

కృత్రిమ వేషాల వికృతావేశాలు
ప్రదర్శించలేవు యోగశక్తిని
ప్రణాళికల దత్తపది
శేముషీ విశేషాలను వ్యక్తీకరించలేదు ...
కాలచ్ఛాయా చేలాంచలాలు
కప్పలేవు కబంధుల దురాంతాన్ని ...
నేటి తుఫాను గాలుల కుహనాయత్నాలు
రేపటి కిసలయ వితతిపై కక్షసాధించలేవు!
మృషాధ్యాన వరత్వం విషకుతులను
మార్చలేదు ఋషి వతులుగా!
విశాల మనశ్శాద్వల సీమలో
మిణ్ణాగుల పరవళ్ళనరికట్టలేదు ...
దుఃఖాశ్రు జలకణాలు తుడువదు
మార్మిని శేతకిరణాల ఉత్తరీయం
గతాభిషిక్త విషాద నీలోత్పలాలను
విహరించేజ్యోత్స్నా విర్భూతి హరించదు!
పర్వతసానువుల గుప్తాటవులలో
ఊటబావుల చెంపలపై పరీస్రవాలకాట్లు...
సత్వగుణం పటించే విటపీపటుభుజాలు
ప్రేలాడుస్తున్నవి విషవన్నాగాల ఊడలు...

— సోమసుందర్

దాంతో రాధాపతి ముఖం ఒక్కసారిగా వికసించింది. "శివా!" అంటూ మిత్రుడి రెండు చేతులు పట్టుకొని, "నువ్వు మామూలు మనిషివి కావురా. మా పాలిట దేవుడివి! భగవంతుడు కూడా మా గుండె కోతను ఇంత త్వరగా అర్థం చేసుకోలేడేమో! నేను నోరు తెరచి అడక్కుండానే నా కోర్కె గమనించి తీర్చేస్తున్నావురా నువ్వు కన్న ప్రేమకంటే పెంచిన ప్రేమ గొప్పదంటారు. చంద్రం రెండు సంవత్సరాలు మీ దగ్గర పెరిగాడు. వాణ్ణి వదులుకోవాలంటే— ఆ త్యాగం చేయాలంటే ఎంత కష్టమో నేను ఊహించుకోగలను. అయితే నాభార్య రాజ్యం— దాన్నిచూశావురా? ఈ ఒక్క రోజులోనే పదిసార్లు ఫిట్సు వచ్చాయి. మరో విడ్డూరమేమిటో తెలుసా, శివా! అది ఇప్పుడు వట్టిమనిషి కాదు, గర్భవతి! ఇది పాపం గర్భవతి అని డాక్టరు తెలియజెప్పటం, అటు గోపాలం ప్రమాదవశాత్తూ చనిపోవటం అన్నీ ఒక్కరోజులోనే జరిగిపోయాయి. చూస్తుంటే ఏదో అతీతశక్తి అంతా కావాలని జరిపిస్తోందా అన్నట్లుందిరా పరిస్థితి'' అని అన్నాడు.

"నీవు చెబుతున్నది వింటుంటే నాకూ అంతా చిత్రంగానే ఉందిరా పతీ. ఎంతైనా మనం విధిని ఎదిరించలేం. జరిగేవాట్ని అలా జరిగిపోనివ్వవల్సిందే. దిగులుపడి, గుండె పగిలి ప్రయోజనం ఏముంది?'' అంటూ తనకు తోచిన విధంగా రాధాపతిని ఓదార్చి, చంద్రాన్ని అక్కడే విడిచిపెట్టి, రెండురోజులు ఉన్నాక భార్యతోపాటు తిరిగి హైదరాబాద్ వెళ్ళిపోయాడు శివరావు.

* * *

"డాడీ, నా పాకెట్ మనీ ఏది?'' అడిగాడు చంద్రం.

ఉదయం స్కూలుకని బయలుదేరిన రాధాపతికి వాడు అలా అనేసరికి అడుగు ముందుకు పడలేదు.

చంద్రం వైపు వింతగా, వెర్రిగాచూశాడు. ఈ పిలుపులు, అలవాట్లు, చూస్తుంటే వీడు అసలు తన కొడుకు చంద్రమేనా? అనిపిస్తోంది ఒక్కోసారి. ఇంగ్లీషుమీడియమ్ చదువు కాబట్టి పిలుపుల్లో తేడా వచ్చి ఉంటుందిలే అని సరిపెట్టుకున్నాడు. ఇక అలవాట్ల విషయంలో కోటీశ్వరుడి పోకడే కనిపిస్తోంది.

# కన్నహృదయాలు

పీటమీద కూర్చొని భోంచేయరా అంటే, లేదు 'నాకు టేబిల్ మీల్సే అలవాటు' అంటాడు. 'డెయిలీ ఫ్రూట్స్ తినటం నాకు అలవాటు. సాయంకాలం వచ్చేటప్పుడు పళ్ళు తీసుకురా డాడీ' అంటాడు. 'మార్నింగ్, ఈవినింగ్ హార్లిక్స్ తాగుతూంటాము — హార్లిక్స్ పెద్ద సీసా తెప్పించు మమ్మీ' అంటాడు. ప్రతిరోజూ ఉదయం పాకెట్ మనీ అడుగుతాడు. పదిపైసలు, పావలా ఇస్తే విసిరి అవతల కొడతాడు. 'పాకెట్ మనీ అంటే హైద్రాబాద్‌లో మా డాడీ ఎప్పుడూ పదిరూపాయలకు తక్కువ ఇచ్చేవాడు కాదు. స్కూల్‌దగ్గర నేను ఐస్‌క్రీమ్, ఇంకా ఏది కావాలంటే అది కొనుక్కొనేవాణ్ని. మువ్విచ్చే ఈ పదిపైసలు, పావలా నేను మా ఇంట్లో పనిచేసే కుర్రాడికి ఇస్తూండే వాణ్ని తెలుసా? నేను పాకెట్ మనీ ఎప్పుడు అడిగినా పది రూపాయలకు తక్కువ ఇస్తే తీసుకొనేది లేదు' అని నిక్కచ్చిగా చెప్పేసాడు.

ఎదిగివచ్చే కొడుకు, బుద్ధిమంతుడు అయిన గోపాలం పోయిన గంపెడు దిగులులో ఉండి, ఇన్నిరోజులూ చంద్రం కోరిన ప్రకారమే చేశాడు రాధాపతి. తన ఆర్థిక స్థితి గతులను బట్టి ఇక వాడి అలవాట్లను కొనసాగనీయటం దుర్లభం. అయినా వేలెడులేడు, వీడికి తను రుడిపి వదుచుకోవటమేమిటి ?

అసలు ఈ చంద్రం ఎవరు ? తన కన్న కొడుకు హైద్రాబాద్ వెళ్ళకముందు వీడు తాము పెట్టిన పచ్చడి మెతుకులను పరమాన్నంగా భావించి తినేవాడు. శ్రద్ధగా చదువుకొనేవాడు. ఏనాడూ పైసా అడిగి ఎరుగడు. ఉన్నదానిలో వాళ్ళ అవసరాలను గమనించి తనే వాళ్ళకు కావలసినవి సమకూర్చేవాడు. అలాంటిది ఇప్పుడు వీడివన్నీ గొంతెమ్మ కోర్కెలయ్యాయి.

లక్షాధికారియైన శివరావు పెంపకంలో చదువుకొని వృద్ధిలోకి వస్తాడు అనుకున్నాడు గాని, డబ్బు మైకంలోపడి ఇలా మూర్ఖుడిగా మారతాడు అని అనుకోలేదు. ఎంతైనా తన దగ్గిర పెరగవలసినవాడు వీడు ఉపేక్షించి లాభంలేదు. వీణ్నిలా వదిలేస్తే ఏమైనా అయిపోతాడు.

"ఇంద తీసుకో" అంటూ పదిపైసల బిళ్లను చంద్రం చేతిలో పెట్టాడు రాధాపతి కావాలని.

"పదిరూపాయలకు తక్కువైతే నేను తీసుకోనని తెలియదూ ?" అంటూ దాన్ని విసిరిపారేశాడు చంద్రం.

దాంతో రాధాపతికి వెర్రికోపం వచ్చింది. "డబ్బు విసిరివేస్తావా రాస్కెల్ ! నీకు పది పైసలు చాలదూ ? పాకెట్ మనీ పదిరూపాయలకు తక్కువైతే తీసుకోవా ?" అంటూ ఆ ఆవేశంలో వాడి ఆ చెంప ఈ చెంప వాయించాడు.

అంతలో రాజ్యం వచ్చి అడ్డుపడి "మీకేమైనా మతి పోయిందటండీ? అనవసరంగా పసివాడి మీద చేయి చేసుకుంటారేం ?" అంటూ భర్తను కసురుకొంది.

"వీణ్ని చూస్తుంటే నిజంగానే నా మతి పోతోంది రాజ్యం. మనమేమిటి, మన స్థితిగతులేమిటి ? వీడివన్నీ మహారాజా పోకడలు. తెల్లవారి లేచింది మొదలు ఇంటినిండా పళ్ళు ఫలాలు ఉండాలా ? మూడురోజులకు ఒక హార్లిక్స్ సీసా కావాలా ? టేబిల్ మీల్స్ తప్పితే క్రింద కూర్చొని తినడా ? కాస్తంత చినిగినా ఆ బట్టలు మరి వేసుకోడా? పైగా పాకెట్ మనీ! పదిరూపాయలకు తక్కువైతే తీసుకోడా ? వీడి ఈ అలవాట్లు, ఖర్చులు మనం భరించగలమా ? మొక్కై వంగంది మ్రానై వంగదు రాజ్యం" అన్నాడు రాధాపతి అక్కసుకొద్దీ.

"అందుకని పిల్లవాణ్ని బలవంతానా చంపుతారా? మొదట్నుంచీ చంద్రం ఎలాంటి వాడో మనకు తెలియదా ? కానీ, వీడు ఈరోజు ఇలా మారాడంటే కారణం ఏమిటి? రెండుసంవత్సరాలుగా వాడు పెరుగుతున్న వాతావరణం—మీరే బిడ్డల ఉజ్వలభవిష్యత్తు అంటూ అత్యాశకుపోయి వీణ్ని హైద్రాబాద్ పంపారు. ఇన్నిరోజులూ ఓ లక్షాధికారి ఇంట్లో పెరిగాడు వాడు. మరి అక్కడి అలవాట్లు అంత శులభంగా ఎలా మరిచి పోగలడు ? లోకం, మన ఆర్థిక పరిస్థితులు అర్థంచేసుకొనే వయసేనా వీడిది ? చంద్రం మన కన్నబిడ్డే అయినా శివరావుగారితో పంపిన రోజే వీడిమీద హక్కు, అధికారం పోయిందండీ, పద్ధతులు నచ్చలేదని పసివాడిమీద చేయి చేసుకోవటం మూర్ఖత్వమే అవుతుంది."

భార్య మాటల్లో దాగిఉన్న యదార్థాన్ని అర్థం చేసుకొనే ప్రయత్నంచేస్తూ బయటికి వెళ్లాడు రాధాపతి


10-4 '81

ఉగాది సంచికలో

ఇంద్రసింహాసనం


ఆనందారామం

సీరియల్


# విద్యుచ్ఛక్తి కారు !

"అతి త్వరలో అతి శక్తివంతమైన బ్యాటరీలు తయారయి, పెట్రోలుతో పని లేకుండా కార్లు రోడ్లమీద స్వేచ్ఛగా తిరుగుతుంటాయి." ఇది చాలా ఆశాజనకంగానే వున్నది. ప్రపంచంలోని ప్రముఖ పారిశ్రామిక దేశాల నిపుణులు పశ్చిమ జర్మనీలోని మాన్‌హీమ్, హీడిల్‌బర్గ్ పట్టణాలలో సమావేశమై, కరెంటు కారు రాగల అవకాశాలను చర్చించి చెప్పిన మాటలివి. ఎక్కువ శక్తివంతమైన బ్యాటరీలను తయారుచేయడానికి, అవకాశాలు విస్తృతంగా వున్నాయని, వీటిని భారీయెత్తున తయారు చేయవచ్చునని యీ సమావేశాల అనంతరం ప్రకటించారు. ఇందులో ఒకరకం బ్యాటరీని నేట్రియం గంధకాలతో తయారు చేస్తారు. వీటి సహాయంతో కార్లు 250 కి. మీ. దూరం ప్రయాణం చేయగలవు. ఆ తరువాత గంటన్నర సేపులో రీ చార్జింగ్ చేయవచ్చు. ఈ రకంగా ఒక్క బ్యాటరీని వెయ్యి సార్లు చార్జింగ్ చేయవచ్చును. పట్టణాలలోనూ, నగరాలలోనూ ప్రయాణాలకు ఈ కార్లు చాలా సౌకర్యంగా వుండగలవు.

# ధర్మపథం



మనస్సునకు శాంతికలిగించే మార్గాన్ని తెలుసుకొనుటకుగాని, తమ సందేహాల తీర్చుకొనుటకుగాని, తరుణోపాయం తెలిసికొనుటకుగాని, దర్శనం చేసుకుంటే కృతార్థులం కాగలమనే సంకల్పంతోగాని, వేరేదయినా కోరికతోగాని మానవులు మహనీయులను దర్శించడానికి వారి సన్నిధికి వెళ్తుతూ ఉంటారు. ఒకప్పుడు వారితో మాటలాడటకు అవకాశం లభించవచ్చును. ఒకప్పుడు అలాంటి అవకాశం దొరకక దర్శనం మాత్రం లభించవచ్చును. ఒకప్పుడు దర్శనం దొరకడమే దుర్లభం కావచ్చును. వారి దర్శనం లభించనప్పుడూ, వారు తమతో సంభాషించనప్పుడూ, ఆ మహనీయులవద్దకు వెళ్లేవారికి అసంతృప్తి కలగడం సర్వసాధారణంగా కానవస్తుంది. కాని అది సరియైన పద్ధతికాదు. ఆ మహనీయుల దగ్గరకు మనం వెళ్లాముగాని, వారు మనవద్దకురాలేదు. రమ్మని వారు మనలను ఆహ్వానించలేదు. మనమే కోరి వెళ్లాము. కాబట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ అసంతృప్తి పడక నిరీక్షించడం మన విధి. వారి దర్శనం కాకపోతే అది మన దురదృష్టమనే అనుకోవాలి.

మహనీయులు తమ దివ్యశక్తులవలన మన మనోగతాభిప్రాయాలను తెలుసుకోగలరు. విసుగుచెందినవారిమీద వారి కరుణాదృష్టి ప్రసరించకపోవచ్చు. ఒకప్పుడు భగవాన్ సత్య

## మహనీయుల ప్రవృత్తి

సాయిని దర్శించి, ఆయన ఆశీర్వాదం పొందదలచిన భక్తులు క్యూలో నిలుచున్నారు. వారు చాలసేపు అలా నిలువవలసి వచ్చింది. భగవాన్ వేదికమీదకి రావడానికి కొంత ఆలస్యమయింది. అప్పుడు క్యూలో నిలబడివున్న ఒకవ్యక్తి, ఆ ఆలస్యానికి చికాకుపడుతూ "ఎంతసేపు యిలా నిలవడం ?" అని మనస్సులో విసుగుకున్నాడు. అప్పుడే వేదికమీదికి వచ్చిన భగవానుని దృష్టి ఆ వ్యక్తిమీద పడింది. వ్యక్తి మనోగతాభిప్రాయాన్ని గ్రహించి ఆయన ఆ వ్యక్తిని నిర్దేశించి "నీకు క్యూలో నిలవడం శ్రమ అయితే, నిలవకుండా వెళ్లిపోవచ్చు. చికాకుపడి ప్రయోజనంలేదు" అని చెప్పినటు వినికిడి. దర్శనానికి వచ్చిన వాళ్ళు చికాకుపడి ప్రయోజనంలేదు. వ్యక్తుల మనః ప్రవృత్తి ననుసరించే మహాత్ముల మనః ప్రవృత్తి ఉంటుంది.

పూర్వం ఎంతో శ్రమపడి ఏడుకొండలు ఎక్కితేనేగాని శ్రీనివాసుని దర్శనం లభించేది కాదు. ఇప్పుడు ఆ శ్రమ తగ్గినా కొన్నిగంటలు క్యూలో నిలవవలసి ఉంటుంది. అది శ్రమ అనుకునే భక్తులు ఆ క్యూలో చేరనే చేరరు. భగవంతుని అంశకలవారే మహనీయులగు మహాత్ములు. వారి దర్శనానికీ, అనుగ్రహానికీ తహతహ పడేవారు తక్కిన శ్రమలను వేటినీ లెక్కించరు. అట్టివారికి మహాత్ముల దర్శనమే కాక వారి అనుగ్రహంకూడా సులభంగానే లభిస్తుంది.

మహనీయులు వ్యక్తుల మనోగతాభిప్రాయాలను సులభంగా గ్రహించగలరు. వారికి అగోచరమైనది ఉండదు. అట్టివారి అనుగ్రహం పొందాలంటే శ్రమలు సహించాలి. వారి అనుగ్రహం లభించకపోతే మన దురదృష్టమనుకోవాలిగాని చికాకుపొందడం, వారియెడల వ్యతిరేకాభిప్రాయం ఏర్పడడం ఎంతమాత్రం తగదు.

---

అతడు సాయంత్రం ఇంటికి వచ్చేసరికి చంద్రానికి జ్వరంతో వళ్ళు పేలిపోతోంది. "నేనిక్కడ ఉండను. డాడీ, మమ్మీ మీ దగ్గిరికి వచ్చేస్తాను. హైదరాబాద్ వచ్చేస్తాను నేను" అంటూ ఒకటే కలవరిస్తున్నాడండీ వీడు" అని చెప్పి వలవల ఏడ్చింది రాజ్యం.

రాధాపతికి కూడా కళ్లనీళ్లు ఆగలేదు. వెంటనేవెళ్లి డాక్టర్ని తీసుకువచ్చి చూపించాడు. ఆయన ఇంజక్షన్ చేసి, ఏవో మందు లిచ్చి వెళ్లిపోయాడు.

"నేనూ బాగా ఆలోచించాను రాజ్యం. పొద్దున నీవు చెప్పిందే నిజం. చంద్రం మన దగ్గిరే ఉండి ఉంటే గోపాలంలా మనం పెట్టింది తిని, చెప్పినట్లే నడుచుకుండే వాడు. కానీ, రేపటి వెలుగును ఆశించి హైదరాబాద్ పంపాం. అక్కడి వాతావరణం, అలవాట్లు వీణ్ణి మార్చివేశాయి. మన చేయి దాటి పోయాడు వీడు. శివరావు దగ్గర సుఖాలకు, డబ్బుకు అలవాటు పడిన వీడు ఈ పేదరికంలో మన మధ్య ఉండాలంటే— అది ఆత్మసంఘర్షణకు దారి తీస్తుంది వీడి లేత హృదయం చెదిరిపోతే అది వెర్రితలలు వేసి ఎందుకూ కొరకాకుండా పోతాడు. అయితే రాజ్యం, నేను మొదట్నుంచీ కోరుకునేది నా బిడ్డల ఉజ్వల భవిష్యత్తు..." రాధాపతి గొంతు పూడుకుపోయింది.

"నాకూ అంతే అనిపిస్తోందండీ ఇక్కడే మనమధ్యే ఉండాలంటే నిజంగానే వీడి లేత మనసు చెదరిపోతుంది. తిరిగి శివరావుగారి దగ్గిరికే పంపితే— అక్కడ హాయిగా ఉండగలుగుతాడేమో? చదువు సంధ్యలు అబ్బి నా బిడ్డ వృద్ధిలోకి రావటమే నండీ కన్నతల్లిగా నేను కోరుకునేది. కాకపోతే తమ ప్రేమాభిమానాలను కేవలం డబ్బు ద్వారానే చూపించి, పసివాణ్ణి పెడత్రోవ పట్టించవద్దని నేను శివరావుగారికి, సావిత్రికీ నచ్చచెబుతాను. వాళ్ళు ఎలా చెబితే అలా నడుచుకుంటాడు వీడు. మనం చెయ్యలేని పని వాళ్లతోనే చేయిద్దాం. మీరు వెళ్లి వెంటనే టెలిగ్రామ్ ఇచ్చి శివరావుగార్ని, సావిత్రిని రమ్మనమనండి. జ్వరం తగ్గగానే వీణ్ణి వాళ్లతో పంపేద్దాం. భగవదనుగ్రహం ఉంటే మనకు తిరిగి మగ బిడ్డే పుడతాడు. వాణ్ణయినా మన పరిస్థితులకు అనుగుణంగా పెంచుకుందాం. వాడిపై పూర్తి అధికారం నాకే ఇవ్వాలి... ఏం?"

రాజ్యాన్ని, ఆమె నిర్ణయాన్ని, ఆశలను చూసిన రాధాపతికి కళ్లనీళ్లు ఆగలేదు. "అలాగే రాజ్యం... అలాగే" అంటూ దస్తీతో కళ్ళు తుడుచుకొని, శివరావు దంపతులకు టెలిగ్రామ్ ఇవ్వటానికి పోస్టాఫీసు వైపు వెళ్లాడు వడివడిగా.